# నిస్వార్థసేవ ద్వారా మానవత్వము దివ్యత్వమును పొందుతుంది

ప్రేమస్వరూపులారా!

మానవుని ఉత్తేజపూరితునిగాను, ఉన్నత మానవునిగను తీర్చిదిద్దేది సేవ. మానసిక శక్తిని, బుద్ధియొక్క శక్తిని వికసింపచేసి ప్రకటింపజేయునదే యీ నిస్వార్థసేవ. అప్రయత్నముగా దైవత్వమును అనుభవింపచేస్తుంది, యీ సేవ. వజ్రము ప్రకాశించవలెనన్న అనేక విధములుగా కోతలు కోయవలసివస్తుంది. అదే విధముగా మానవత్వము వికసించవలెనన్నను, ప్రకటించవలెనన్నను సమాజ సేవలో పాల్గొనాలి. నీ సేవ ప్రపంచమునకేమాత్రము అవసరము లేదు. సేవలు చేయకపోతే ప్రపంచము నిలచిపోయే స్థితిలో లేదు. కానీ, సేవలు దేనికోసం? మీ నిమిత్తమై మీరు సేవలు చేయాలి. మీ మానసిక పవిత్రతకోసము, నిర్మలత్వముకోసము సేవను ఆచరించాలి. ఈ సేవ అనేకత్వములోని ఏకత్వమును గుర్తింపచేస్తుంది. ఐకమత్యమును అభివృద్ధి గావిస్తుంది. ఈ ఐకమత్యమే నిర్మలత్వానికి మార్గమవుతుంది. ఈ నిర్మలత్వమే దివ్యత్వమును అందుకోగలుగుతుంది. కనుకనే Unity, Purity, Divinity యీ మూడింటి యొక్క సమ్మిళితమైన స్వరూపమే మానవత్వము.

**శరీరము రావటము కేవలము స్వార్థముకోసము కాదు**

ఈ అన్నింటికి నిస్వార్థసేవ అత్యవసరము. ఈ పవిత్రమైన నిస్వార్థ కర్మలచేత మానవత్వము దివ్యత్వమును అందుకుంటుంది. 'పరోపకారార్థమిదం శరీరమ్'. శరీరము రావటము కేవలము స్వార్థముకోసము కాదు. మన బుద్ధిని, మన మనస్సును మన నిమిత్తమై యే విధముగా ఉపయోగపెట్టుకుంటున్నామో అదే మనోబుద్ధులను పరుల నిమిత్తము ప్రవేశపెట్టి దానిని పవిత్రము గావించుకోవాలి. స్వార్థ పరార్థములతో కూడినదే యీ నిస్వార్థ కర్మ. స్వార్థములేక పరార్థము ప్రారంభము కాదు. కనుక స్వార్థమును మనము విసర్జించనక్కరలేదు. ఐతే యీ

sri sathyasai vachanamrutam

స్వార్థమును యే విధమైన ప్రీతితో అనుభవిస్తున్నామో అదే ప్రీతితో నిస్వార్థమైన పరార్థమునందుకూడను ప్రవేశపెట్టాలి.

దీనికి ఐదు విధములైన గుణములు అత్యవసరము. మొట్టమొదటిది, ప్రపత్తి. అదే dedication. రెండవది devotion, మూడవది discipline, నాల్గవది discrimination, ఐదవది determination. ఈ ఐదు కూడను మానవుని సేవలో పంచప్రాణములుగా రూపొందుతాయి. ఈ 'ద'కార పంచకములను మనము చక్కగా ప్రవేశపెట్టినప్పుడు పంచభూతములేకాకుండా, పంచ ప్రాణములేకాకుండా పంచకోశములుకూడా పవిత్రమవుతాయి. నైతిక, ధార్మిక, ఆధ్యాత్మిక, లౌకిక, వైజ్ఞానిక ఇలా అన్ని రంగములందు యీ పంచప్రాణములు అత్యవసరము. ఈ ఐదు విధములైన మార్గములే లేక ఏ కార్యము మనము చేయలేము.

**సేవలో పాల్గొనవలెనన్న మొట్టమొదట అహంకారమును త్యాగము చెయ్యాలి.**

మొట్టమొదటిది dedication. దేనికి? భగవంతునికా లేక ప్రపంచమునకా లేక పనికా? దేనికి dedication చెయ్యాలి? ప్రతి ఒక్క పనిని మొట్ట మొదట మనము dedication చెయ్యాలి. మానవుడు ఏ కార్యములో ప్రవేశించినప్పటికిని మొట్టమొదట పెనుభూతముగా వచ్చి అడ్డము తగులుతుంది, బుద్ధి. అదే అహంకారము. ఈ అహంకారమును మొట్టమొదట dedication చెయ్యాలి. అహంకారమును త్యజించినప్పుడే మనము యే కార్యము చేసినా పవిత్రమైన కార్యముగా రూపొందుతుంది. అహంకారము వుండినంతవరకు మానవునకు, ఆత్మ తత్త్వమునకు యేమాత్రము సంబంధ బాంధవ్యము చేకూరదు. అహంకారము వుండిన వ్యక్తి ఆత్మతత్త్వమును అర్థము చేసుకోలేడు. ఆనందమును కూడను అనుభవించలేడు. కనుక, మొట్టమొదట యే కార్యములో ప్రవేశించినప్పటికి యీ అహంకారమును త్యాగము చేయాలి. విద్యాహంకారముగాని, కుల అహంకారముగాని, మత అహంకారముగాని, ధన అహంకారముగాని, రాజ్య అహంకారముగాని, సౌందర్య అహంకారముగాని, యీ విధముగా ఎనిమిది విధములైన అహంకారములుంటున్నాయి. యీ అష్టవిధములైన అహంకారమును మొట్టమొదట మనము త్యాగము చెయ్యాలి. ఈ అహంకారము ఎంతవరకు శాశ్వతము?

srisathyasaivachanamrutam

గొప్ప, ధనము వున్నదని అహంకారపడవచ్చు. ఈ ధనము ఎంతకాలము? విద్య వున్నదని అహంకారము వుండవచ్చు, కాని ఆవిద్యను ఉపయోగము చేయకపోతే ప్రయోజన మేమిటి? కనుక, యీ విధముగా అహంకార పడటానికి అవకాశమే లేదు మానవునకు. అహంకారము కేవలము అజ్ఞాన స్వరూపమే! కనుక, మొట్టమొదట మనము అహంకారము నిర్మూలము గావించటానికి ప్రయత్నించాలి. అహంకారము నిర్మూలము గావించుకున్నప్పుడే సేవలో మనకు నడుము వంగుతుంది. అహంకారము వుండినంతవరకు నడుము వంగదు. తలవంచము. ఏనాడు మనము నడుము వంచి, తలవంచి పనిచేస్తామో ఆనాడే అహంకారము నిలిచిపోతుంది. కనుక, సేవలో పాల్గొనవలెనన్న మొట్టమొదట అహంకారము త్యాగము చెయ్యాలి.

**అహంకారము నిర్మూలమైనప్పుడే పరిశుద్ధమైన భక్తి ప్రారంభమవుతుంది**

రెండవది devotion అంటే యేమిటి? జపము చేయటమో, భజన చేయటమో వ్రతములు చేయటమో యీ మాత్రమే devotion అనగా భక్తి అని మనం అనుకుంటున్నాము. విష్ణుస్వరూపమైన విశ్వాసాన్ని మనము ప్రేమించాలి. అనగా ఏమిటి? విష్ణుత్వమనగా సర్వవ్యాపకత్వమని అర్థము. అనగా సర్వమానవులయందు దైవత్వమును మనము గుర్తించాలి. 'విశ్వం విష్ణు స్వరూపం, భజసేవాయాం'. అది భక్తియొక్క వుత్పత్తి. అహంకారము నిర్మూలమైనప్పుడే పరిశుద్ధమైన భక్తి ప్రారంభమవుతుంది. ఎప్పుడు యీ భక్తి మనలను అభివృద్ధిగావింపచేస్తుందో అప్పుడే discipline, అనగా క్రమశిక్షణ.

**క్రమశిక్షణ (discipline) అనేది మన జీవితములో ఒక భాగముగా ఉండాలి**

Discipline అనగా ఏమిటి? ఒక నియమము. నియమము లేకుండా యే కార్యము మనము ఆచరించలేము. ఆ విధముగా నియమమును మీరి నడచుకుంటే కొన్ని ప్రమాదములకు గురిఅవుతాము. కొంత అనానుకూలములుకూడను సంభవించవచ్చు. నియమము అత్యవసరమైనది. 'న శ్రేయో నియమం వినా' అన్నారు. నియమము లేకపోతే శ్రేయస్సు ఉండదు. ప్రతిదానికికూడను ఒక నియమము అవసరము. నిజానికి, మన జీవితమే ఒక నియమములో అభివృద్ధి పొందుతున్నది. ఆ నియమమే లేక యిది రోగముగా మారిపోతుంది. ఇప్పుడు మన టెంపరేచరు చూడండి. 98.4$^0$F వుంటున్నది. perfectly normal అంటాము.

srisathyasaivachanamrutam

ఈ విధముగా వుండినపుడే healthy body. 99$^0$F వచ్చిందా, రోగము బయలుదేరింది. మన Blood Pressure 120 / 80 అనేది perfectly normal. కొంచెం క్రింద 98 లేక 85 వచ్చెనా నార్మల్‌కు విరుద్ధమైపోతుంది. రోగము ప్రారంభమవుతుంది. అదే విధముగా గుండెకొట్టుకోటంకూడాను. కొంచెం ఎక్కువైందా, heart weak అయింది. eye sight కూడాను. ఎంత వరకునో అంత మాత్రమే చూడగలరు. ఎక్కువ వెలుగు చూస్తే రెటీనా burn అయిపోతుంది. ఇంక eardrums కూడా అంతే? ఈ విధముగా ఒక్కొక్కటి మనదేహములోని భాగములు విచారణ చేస్తే అన్ని వాటివాటి నియమము ననుసరించియే వుంటున్నాయి. కనుక, యీ విధముగా చూస్తే మన లైఫ్ అంతా పైకి లిమిటెడ్‌గా ఉంటున్నది. అయినపుడు ఆధ్యాత్మికములో లిమిట్ లేకపోతే ఎట్లా కుదురుతుంది.? కనుక, discipline కు సంబంధించిన Rules and Regulations సత్యసాయి ఆర్గనైజేషన్‌లో uniform గా వుంటుండాలి. ఒక State లో ఒక విధంగాను, మరొక State లో మరొకవిధంగాను వుండకూడదు. సేవలు వేరుగా వుండవచ్చు, స్థానములు వేరుగా వుండవచ్చు. కానీ, మన ఆశయములు ఒకే standard గా వుంటుండాలి. ఎక్కడ సాయి సంస్థలకు పోయినప్పటికి చాలా వినయముగా, విధేయతగా పెద్దలను గౌరవిస్తూ యిక parents దగ్గర చక్కగా మాట్లాడుతూ ప్రేమతత్త్వాన్ని ప్రకటించాలి. ఒక బజారులో తిరగనీ, హాస్పటలుకు పోనీ లేక మార్కెట్‌కు పోనీ, మన ప్రవర్తనబట్టి మన behaviour ను బట్టి మన discipline బట్టి మనం సత్యసాయి ఆర్గనైజేషన్‌వారమని కొత్తవారుకూడా వూహించగలగాలి. Discipline అనేది Shadow వలె మనలను అనుసరించాలి. అదే విధముగా మన discipline అనేది యింటిలోగాని బజారులోగాని, ఆఖరుకు విదేశాలకు వెళ్లినాగాని ఒక్కటిగానే Shadow మాదిరి రావాలి. Discipline is a way of life. ఇది మన లైఫ్‌లో ఒక భాగముగా వుండాలి.

**మన అంతరాత్మను మనం అనుసరించాలి**

Devotion, మరియు discipline ఈ రెండింటిని అనుసరించేదిగా వుండాలి. discrimination ఎట్లా? ఏ పని చేసినా is it good or bad, is it right or wrong అని discrimination చెయ్యాలి. ఈ discrimination చేయకుండా discipline గాని, discipline

sri sathyasai vahini vacharamrutam

లేకుండా devotion గాని, devotion లేక dedication గాని ఉండదానికి వీలులేదు. కనుక, మనకు యీ discrimination చాలా అవసరము. ఎప్పుడు యీ discrimination పనికివస్తుంది? మంచి చెడ్డలు కలసినప్పుడు, darkness and light చేరినప్పుడు, heat and cold రెండూ ఉన్నప్పుడు యీ విధముగా రెండు పదార్థములు చేరినప్పుడే అక్కడ discrimination పనికివస్తుంది. మానవునియందు మంచి, చెడ్డ రెండు చేరినాయి. ఈ good and bad మధ్య మనము discrimination చెయ్యాలి. ఈ discrimination ఎలా చెయ్యాలంటే mind తో కాదు. బుద్ధితో కాదు, మన conscience తో చేయాలి. బుద్ధిని మనం సాధారణముగా discrimination power గా అనుకుంటున్నాము. కాని, బుద్ధి discriminate చేసిన తరువాతకూడను మనం conscience agree చేయకుండా వుండవచ్చు. కనుక, అన్నిటికంటె ప్రధానమైనది మన conscience. ఇదే మన Master. చాలా ప్రధానము. అందువలనే follow the Master అని చెప్పారు. who is your Master ? your conscience is your Master నీ ఆత్మ నీయొక్క గురువు. నీ ఆత్మ నీ యొక్క దైవము. ఎక్కడనుండి వచ్చినది? ఎందుకోసం దీనికింత పవిత్రత వచ్చిందంటే యీ conscience అనేది conciousness నుండి వచ్చింది. ఈ consciousness అనేది సర్వత్రా నిండినటువంటిది. కానీ, యీనాడు మనము consciousness ను follow చేయటంలేదు. ఇంద్రియములను అనుసరిస్తున్నాము. చూసింది చూసినట్లు follow చేయకూడదు. విన్నది విన్నట్లు follow చేయకూడదు. ఈ senses నుండి వచ్చిన matter ను అంతా conscience కి అప్పచెప్పాలి. ఈ conscience మనకు సరియైన answer అందిస్తుంది. ఒక చిన్న ఉదాహరణ.

ఒక దొంగ ఒకరాత్రి ఒకరింటికి వెళ్లి దొంగతనము చేశాడు. రెండవ దినము పోలీసు అతనిని పట్టుకున్నాడు. కానీ తప్పించుకునే నిమిత్తమై 'నేను రాత్రి పోలేదు, దొంగతనము చేయలేదు. నేను ఆ వస్తువులు తేలేదని' వాదిస్తాడు. యీ వాదన బుద్ధి, మనసులతో యేకమైన వాదన. కాని conscience మాత్రము 'నీవు రాత్రి పోయావు. ఫలాన వస్తువు తెచ్చి ఫలానా చోట పెట్టావు', అని truth చెపుతుంది. కనుకనే యీ conscience నుండి మనము discriminate చేయాలి. అప్పుడు self satisfaction బయలుదేరుతుంది. Self satisfaction చాల అవసరము. ఈ self satisfaction ఎప్పుడు వస్తుంది? self confidence develop



sri sathyasai vachanamrutam

చేసుకుంటే వస్తుంది. ఈ self satisfaction వచ్చినప్పుడే self sacrifice చేస్తాడు. ఎప్పుడు self sacrifice చేస్తావో అప్పుడే self realisation వస్తుంది. కనుక, మొట్టమొదట ప్రతి వ్యక్తికి self confidence అత్యవసరం. ఈ confidence తో మనము discriminate చెయ్యాలి. కనుక dedication, devotion, discipline,discrimination యివి అన్నీ ఒకదానికొకటి సన్నిహిత సంబంధము కల్గి వుంటాయి. ఇవి అన్నీకూడా అన్యోన్యరీతిలో మెలగాలి. అవినాభావ సంబంధముగా వుండాలి. అప్పుడే మానవుని ఆలోచనా విధానములో ఒక విధమైన దృఢత్వము బయలుదేరుతుంది. అప్పుడది determination అంటారు.

Determination అంటే పట్టుదల. యీ పట్టుదల అన్నింటికి పనికిరాదు. ఏదంటే అది పట్టుదలతో మనం చేయకూడదు. discrimination చేసి good అని తెలిసాక దానిపైన పట్టుపట్టాలి. ఇది తప్పు అని discriminate చేశాక ఆ తప్పు చేయాలని పట్టుపడితే చెడిపోతారు. కనుక, మంచి అని నీ హృదయానికి తెలిశాక దానిపై పట్టుపట్టి సాధించడానికి పూనుకో! ఈ విధంగా ప్రతిక్రియకు యీ ఐదు అత్యవసరమైనవి. ఇవన్నీ చేరి మానవత్వాన్ని సార్థకము చేస్తున్నాయి. మానవత్వాన్ని దివ్యత్యంగా మార్చటానికి యీ ఐదు అత్యవసరము. మనం యేపని చేసినా మనకు తృప్తికరమేకాక మిగతావారికికూడా తృప్తికరంగా వుండేదిగా వుండాలి. కొన్ని ఉదాహరణములు. డాక్టర్లు వున్నారు. ఈ డాక్టర్లు అనేకమంది పేషంట్లను చూస్తారు. దేనికోసం? యిది సేవకాదు, వారి వృత్తి. సేవ అనగా ఏమి? బాధపడేవారిని ఆ బాధలనుండి విముక్తి గావించటం. కానీ ఆ రిలీఫ్ మనము యిస్తున్నామా లేదా, అదే discrimination చేయాలి. ఒక చిన్న ఉదాహరణము. ఒక పేషంటును నీవు చక్కగా పరీక్ష చేశావు. B.P. చూశావు E.C.G. చూశావు అన్నీ చూశావు. నీకు తృప్తి అయినది. అన్నీ చూశాక అయ్యా! నీయొక్క heart enlarge అయిందంటే, వానికి దుఃఖము వస్తుంది. అప్పుడు నీవు సేవ చేసినవాడివి అవుతావా? బాధపెట్టినవాడివి అవుతావా? డాక్టరుగా వున్నవారు ఆ విధముగా చెప్పకూడదు, పేషంటుకి. దానిని నివారణగావించే ఉపాయములు బోధించు. 'అయ్యా! నీకు బ్లడ్‌ప్రెషరు ఎక్కువ కావటంవలన యిలావుంది. బ్లడ్‌ప్రెషరు తగ్గించుకోవటానికి ప్రయత్నించాలి. వర్రీస్‌ని తగ్గించుకో'మని ఉపదేశించి దానికి తగిన మందులిస్తే కొంతవరకు తృప్తి అవుతుంది. అంతే గాని, నీవు అతని హార్టు ఎన్‌లార్జి అయిందని చెప్పి ఎన్ని ఔషధములిచ్చినా వాని

sri sathyasai vachanamrutam

మనోవ్యాధి తగ్గదు. పేషెంటుకి మనం యీ విధముగా యేనాడు చెప్పకూడదు. వానికి ధైర్యాన్ని బోధించాలి. అదీ ఒక విధమైన ఔషధమే.' ఆ విధంగా పేషంటును బాగుపరచే దానిలో మనం యెంతైన ప్రయత్నించాలి.

**పవిత్రమైన భావములు, ప్రవర్తనలు అభివృద్ధిపరచడానికి అధ్యాత్మికమే సరియైన మార్గము**

ఈనాడు మానవునికి సైకలాజికల్‌గా ఎన్నో రోగాలు వస్తున్నాయి. మానవునికి వచ్చే రోగములలో అధిక భాగము మానసిక విశ్రాంతి లేకపోవటంవల్ల వచ్చినవే! 90% మనసుకు రెస్టు లేదు. ఇది meditation పైన books చదువుతే వచ్చేది కాదు. లేక గురువు బోధిస్తే వచ్చేదికాదు. మెడిటేషన్ అనేది బయటనుండి కూరేది కాదు. లోపల వుండేటువంటిది. ఒక విధమైన ఆత్మవిశ్వాసము కలిగినప్పుడే మెడిటేషన్ ఈజీగా మనకు కుదిరిపోతుంది. కనుక మనము విశ్వాసాన్ని పెంచుకోవాలి. ఆ విశ్వాసములో ఎవరిని మనము బాధించకుండా చూసుకోవాలి. ఈ వచ్చిన బాధను నివారణ గావించే ఉపాయములు బోధించాలి. చాలామంది డాక్టర్లుకూడా యిక్కడ సమావేశమయ్యారు. కనుక, వారుకూడా అర్థం చేసుకునేటట్లు బోధించాలి. డాక్టర్లు ముఖ్యముగా పేషెంట్లదగ్గర నవ్వు ముఖముతో మాట్లాడాలి. నవ్వుతూ మాట్లాడి వారికి ధైరాన్ని యివ్వాలి. Don't worry అని చెప్పాలి రోగులకు. What is the shape of worry! It is a mentally created fear. Don't worry అని రోగులకు ఎంకరేజిమెంటు ధైర్యము యివ్వాలి. ఒక పేషెంటు డాక్టరు దగ్గరకు చాలా బాధగా వచ్చాడనుకుందాము. పల్సు చూశాడు డాక్టరు. మామూలుగా డాక్టరు, నవ్వుతూ పల్సు చూస్తుంటే వాడు డాక్టరు ముఖం చూస్తాడు. రోగి నీ ముఖం వాచ్ చేస్తుంటే, నీ ముఖం వానిని భయపెట్టేటట్టు వుంటే వాడక్కడే collapse అయిపోతాడు. పూర్వము ఆరోగ్యముగా వున్నవాడుకూడా ఈ డాక్టరుయొక్క behaviour వల్ల అనారోగ్యములో పడిపోవచ్చు. కనుకనే పవిత్రమైన భావములు, పవిత్రమైన ప్రవర్తనలు, పవిత్రమైన నడతలు, పవిత్రమైన వూహాలు అభివృద్ధిపరచటానికి ఒక్క ఆధ్యాత్మికమే సరియైన మార్గము.

**ఆధ్యాత్మికమనేది ప్రత్యేకముగా ఒక మతము కాదు, అందరియందు ఉండే దివ్యశక్తి**

Spirituality అనేది ఒక religion కాదు, spirituality అనేది అందరియందు వుండే

srisathyasaivachanamrutam

సమత్వమైన దివ్యశక్తి. కనుక, దీనికి భగవత్ప్రీతి కావాలి అన్నారు. దైవప్రీతి, పాపభీతి అన్నాము. ఐతే యీ దైవము ఎక్కడ వున్నాడని మనము భావించాలి? 'ఏకోవసి సర్వభూతాంతరాత్మ.' అందరియందువున్న దైవాన్ని మనము ప్రేమించాలి. కనుక దీనియొక్క అంతరార్థము యేమంటే ప్రతి మానవుని మనం ప్రేమించాలి. ప్రతి జీవిని మనము ప్రేమించాలి. ఎవరిని మనం ద్వేషించినా దైవమును ద్వేషించిన వారమవుతాము. ఒక్కడే పరమాత్మ అందరియందు వుండేది. దైవప్రీతి అనగా దైవానికి ప్రత్యేకమైన ప్రీతికాదు. ప్రతి జీవిని ప్రీతిగా చూసుకోటమే దైవప్రీతి. ఆ ప్రేమను మనము అభివృద్ధిపరచుకుంటే పాపభీతి సహజంగా యేర్పడుతుంది. నేను వేరు, అతను వేరు అనే భిన్నభావము యేర్పడినపుడు ద్వేషము ఏర్పడుతుంది. అప్పుడు పాపమనేదికూడా ప్రవేశిస్తుంది.సర్వులను ప్రేమించేటప్పటికి పాపమనే పదమునకు అవకాశమే లేదు. కనుక యీ పాపమనేది చేయకుండా వుండటానికి సర్వులను ప్రేమించటానికి ప్రయత్నించాలి. ఒక వ్యక్తి కొన్ని దోషములు చేయవచ్చు. చేయరాని పనులు చేయవచ్చు. అయితే, దేహము ఈ విధమైన ప్రవర్తనలో వున్నా, దేహి ఎప్పుడూ నిర్మలంగానే వుంటున్నాడు. నీ ఉపాధిని మాత్రమే నీవు ఆధారము చేసుకోవద్దు. అందరియందు వున్న దివ్యత్వాన్ని నీవు దృష్టిలో పెట్టుకో! ఈ దైవప్రీతి అభివృద్ధిపరచుకుంటే పాపభీతి Shadow వలె వెంటాడుతుంది. మనయొక్క నడతలు, యెక్కడకు వెళ్లినా పవిత్రమైన నడతలుగా వుంటాయి. అలాంటివారిని సమాజముకూడా గౌరవిస్తుంది. మన నడతలచేతనే మనము కీర్తిని సంపాయించగలము.

**సమాజంలో ఉంటున్నప్పుడు మన స్వతంత్రముతోబాటు ఎదుటివారి స్వాతంత్ర్యమును కూడా గౌరవించాలి**

మానవునికి రెండు విధములైన Character వుండాలి. Individual Character, మరియు National Character. National Character అంటే యేమిటి? మనదేశముయొక్క పవిత్రత. 'నాది పవిత్రమైన భారతదేశము. నా పవిత్రమైన భారతదేశము కర్మయోగముతో కూడినది. ఇది త్యాగయోగముతో కూడినది. ఇది దైవముతో కూడినది', ఇలాంటి విశ్వాసమును మనము డెవలప్ చేసుకుంటూ పోవాలి. దేశమునకు ఏ విధమైన చెడుపేరు రాకుండా చూచుకోవాలి. దానికి తగినట్లుగా వ్యక్తిగతమైన పవిత్రతను పెంచుకోవాలి. ఈ Individual Character ఒక

sri sathyasai vahini / vachanamrutam

విధమైన స్వాతంత్ర్యముతో కూడి వుంటుంది. దీనినే Individual freedom అన్నారు. National Character అనేది fundamental law అన్నారు. ఈ fundamental law నీకు, నాకు, వానికి అందరికి సమానమే! Individual freedom లోపల నీవు ఏ పేరు, యేమైన పెట్టుకోవచ్చు. ఏ కర్మలైన ఆచరించుకోవచ్చు. కానీ fundamental law అందరికి సంబంధించినది. నీవు నీ యింటిలో నీ ఆరాధ్య దైవమును ఆరాధించుకో! నీ సిద్ధాంతములు, నీ భావములు, నీ discipline నీవు చక్కగా ఆచరించుకో! కానీ, సమాజములో వుండినప్పుడు సమాజముయొక్క క్షేమమును, సంతృప్తిని దృష్టిలో పెట్టుకోవాలి. Duty అంటే యేమిటనుకున్నారు? ఏదో ఆఫీసుకు పోవటము, తన పని తాను చేసుకోటం యిదికాదు, Duty యొక్క లక్షణము. మన స్వతంత్రము మనకు యెంత ప్రధానమో, ఎదుటివారి స్వతంత్రము వారికికూడా అంత ప్రధానమే! అందువలన వారి స్వతంత్రమునకు అడ్డుతగిలే స్వాతంత్ర్యము మనము అనుభవించరాదు. అదీ నిజమైన స్వాతంత్ర్యము. దీనికి చిన్న ఉదాహరణము. నీకు కరాటే ఆడుకోవాలని, కసరత్తు చేయాలని ఆశ పుట్టింది. నీ యింటిలో నీ యిష్టము వచ్చినట్లు కరాటే ఆడవచ్చు. కానీ, పబ్లిక్ రోడ్డుమీద నీవు కరాటె మొదలుపెడితే నిన్ను పోలీసులు తీసుకుపోతారు. కరాటే ఆడుకోటానికి నీకు యెంత స్వాతంత్ర్యము వుందో నీ కరాటేనుండి తప్పించుకోటానికి ఎదుటివానికికూడా అంతే స్వాతంత్ర్యము వుంది. నీవు ఎదుటవాని స్వాతంత్ర్యమునకు భంగము కలిగించావు. కనుక, పోలీసులు అరెస్టు చేశారు. ఆధ్యాత్మికములోకూడను మన freedom ను మనము అనుసరించినా యితరుల freedom కు మనము అడ్డు తగలకుండా వుండాలి. ఈ Spiritual freedom లోపల ఎవరికి free వుండకూడదు. ఎందుకంటే, వారివారి స్వాతంత్ర్యము వారికి వుండాలి. ఈ ప్రపంచములో ప్రతి మానవునికి ఒక విధమైన స్వాతంత్ర్యము, పరివర్తన వుంటుండాది. యీ ఆధ్యాత్మిక విషయములోపల ఎవరికి వారికి స్వాతంత్ర్యము వుంది.

**సత్యసాయి సంస్థలలోని సభ్యులందరూ ఎవరి బాధ్యతలు వారు నిర్వహించే workers యే!**

ఐతే మనసంస్థ యొక్క నిబంధనలు అందరు సమానముగానే ఆచరించాలి. సంస్థలో ఇప్పుడు అందరూ active workers అని పెట్టుకున్నాము. ఈ workers అని ఎందుకు పెట్టుకున్నాము? దీనికి కారణం ఒకడు office bearer అని, యింకొకరు worker అని

sri sathyasai vachanamrutam

వుంటే యీ office bearerకు కొంచెం అహంకారము రావచ్చు. అందువలన యిక్కడ అందరూ workers!. ఐతే కొన్ని నిబంధనలు అమలుజరిపేవారు లేకపోతే మన వర్కు జరగదు. ఎవరెవరి స్థానములకు తగిన work వారు చెయ్యాలి. అందరూ సేవకులే! సమానమని కాదు యిక్కడ. దీనికి చిన్న వుదాహరణము. ఒక డాక్టరు వున్నాడు. నర్సు వుంది, ఒక కాంపౌడరుకూడా వున్నాడు. ఈ నర్సు, కాంపౌడరు, డాక్టరు ముగ్గురు వర్కర్సే! ఐతే, డాక్టరు కత్తి తీసుకొని పొట్టకోస్తాడు. నర్సు రోగికి ఏ సమయానికి యేదేది అందించాలో అవి అందిస్తుంది. కాంపౌండరు యేమి చేస్తాడు. ఆ క్లీనింగు అవీ చేస్తూ తన పని తాను చేసుకుంటాడు. ముగ్గురు చేసేది పనే! ఐతే, అందరూ వర్కర్సేనని నర్సు పోయి పొట్ట కోయటానికి ప్రయత్నము చేస్తే పేషెంటు బ్రతకడు. అదేరీతిగా State President వున్నాడు. District Convenor వుంటున్నాడు. State Convenor వుంటున్నాడు. వీరందరూ వర్కర్సే! కానీ, వారివారి స్థానములలోపల వారు యే విధమైన ఆర్డర్సు వేయాలో అవి మాత్రమే వారు చేయాలి. ఒక లక్ష్యమును పెట్టుకొని ఎవరి పనులు వారు చెయ్యాలి. మన పని మనము చెయ్యాలి. ఏ పని చేయించాలో ఆ పనిలో స్వయముగా తాను దగ్గర వుండి వారితో చేయించటము అది నీ డ్యూటినే. State President వుంటున్నాడు. తాను State President ను కదా అని వూరికే ఆర్డర్సు వేసి యింట్లో కూర్చోటంకాదు. ఆయన సూపర్‌వైజ్ చేయాలి. అదే ఆయన duty, తాను నడుము వంచి సేవాదళములో పనిచేయనక్కరలేదు. పని చేయించాలి. అది duty, ఈ responsibility తనపైన వుంటున్నది. ఆ విధముగా అందరూ వర్కర్సే! ఇప్పుడు చూడండి. నేనూ ఒక వర్కరే! తెల్లవారి ఏడుగంటలకు వస్తాను. అంతా సర్వే చేస్తాను. అది నావర్కు. నేను వర్కు చేస్తూనే వుంటున్నాను! మీ వర్కు మీరు చెయ్యాలి. ఇదే ideal work. అందరూ చేరి ఒకే వర్కు చేయాలని కాదు, వారి వారి స్థాయికి తగిన వర్కు వారు చెయ్యాలి. అట్లు కాకుండా సాయిబాబా అందరు వర్కర్సు అని చెప్పారని ఎవరో సేవాదళము 'మీరు వంగి పనిచేయండి', అని అనటానికి వీలులేదు. అది మంచిది కాదు. మనము యే వ్యక్తికి ఎప్పుడెప్పుడు ఎక్కడెక్కడ ఏ respect యివ్వాలో ఆ respect ను వారికి యిస్తూ వుండాలి. అది మన డ్యూటీ. ఒకరి కొకరు చక్కగా respect యిచ్చుకుంటూ పోవాలి. ఎందుకంటే ఆ respect అందరియందు వున్న దైవభావమే! State President సేవాదళమునకు respect యివ్వాలి.

sri sathyasai vahini amrutam

సేవాదళ్ State President కు respect యివ్వాలి. ఈ respect అనేది one way traffic కాదు. ఇచ్చి పుచ్చుకోవాలి. ఈనాడు సాయీ సంస్థలు, సాయి భక్తులసంఖ్య అధికము కావటంచేత కొన్ని విధముల డిసిప్లినులు ఖచ్చితముగా అమలు చేయవలసి వచ్చింది. నిజానికి సాయికి ఆర్గనైజేషన్‌తో ఎట్టి సంబంధము లేదు. ఈ సాయి ఆర్గనైజేషన్ మీకు సంబంధమే! మీరు ఆదేశము యివ్వమని, గైడెన్సు యివ్వమని కోరటంచేత మీకు గైడెన్సు యిస్తున్నామేగాని లేకపోతే ఆర్గనైజేషన్‌కు, మాకు సంబంధము లేదు. సంస్థను మీ నిమిత్తమై మీరు ఏర్పాటుచేసుకున్నారు. మీరు నియమించుకున్న నియమాల్ని మీరు చక్కగా పాటిస్తూరావాలి. ఈనాడు దేశము చాలా అల్లకల్లోల పరిస్థితులలో వుంది. కనుక యీ discipline అనే పవిత్రమైన భావమును ప్రపంచములో మనము అందరికి పంచాలి. ఈనాడు కేవలము బోధించి ప్రయోజనము లేదు, గ్రంథములను ప్రింటుకొట్టి పంచి ప్రయోజనము లేదు, ఆచరించి చూపించాలి. అదే ఆధునిక యుగమునందు సరియైన విధానము. Modern age లోపల ప్రతి ఒక్కరు ప్రతి ఒక్కటి గమనిస్తూవుంటారు. కనుక, మొట్టమొదట మనము చేయవలసినది see no evil, do no evil, do what is good, talk no evil, see what is good; talk what is good; that is the way to God. ఈ రకమైన జీవనమునకు మనము సంసిద్ధులు కావాలి. మనము మంచినే చూడాలి, మంచిలో ప్రవేశించాలి, ఎప్పుడూ మంచినే ప్రపంచానికి పంచాలి.

**సాయి సంస్థలో మీరెంత సిన్సియర్‌గా పనిచేస్తారో అంత ఫలితము మీకు వస్తుంది**

యింకొకటి మీరు చక్కగా గుర్తించాలి. ఈ సాయి ఆర్గనైజేషన్సు సాయికి సంబంధించినవని మీరు భావించరాదు. సాయి ఆర్గనైజేషన్ మీ స్వంతముగా భావించాలి. ఈ సాయి ఆర్గనైజేషన్‌లో నేను మెంబరు, నేను ప్రెసిడెంటు, యీ రకమైన హెచ్చుతగ్గు భావములు పెట్టుకోకూడదు. నా స్వంత సంస్థ అనే ఫీలింగుతో మీరు యీ సంస్థలో పని చెయ్యాలి. నీవు ఒక హాస్పటలులో డాక్టరుగా వుంటావు. అంత మాత్రమే నా పని అని పెట్టుకోకూడదు. సాయిసంస్థలు యీ జన్మకుమాత్రమే కొంచెం సంబంధముగా వుండవచ్చు. కానీ ఆర్గనైజేషన్‌లో నీవు చేసిన పుణ్యసంబంధమైన ఫలితము ఎన్ని జన్మలకో మీవెంట రావచ్చును. ఈ పుణ్యమనేది కేవలము భగవంతుని బ్యాంకులో డిపాజిట్ చేసుకున్నది. బ్యాంకులో డిపాజిట్ డ్రా చేస్తే అయిపోతుంది. కాని యీ పుణ్యధనమనేదానిని భగవంతుని బ్యాంకులో ప్రోగుచేసుకున్నవారికి జన్మజన్మలకు

sri sathyasai vahini vachanamrutam

అవదు. కనుక, యీ సేవయే మీకు ప్రధానము. నీవు యీ సంస్థలో వుండినా, వుండకపోయినా, ఎక్కడ వున్నా దీనికి, నీకు సన్నిహిత సంబంధ బాంధవ్యము వున్నట్లుగా భావించాలి. ఇది నీ జన్మహక్కు. కనుక, 'ఈ సంస్థ నాది' అనే భావముతో మీరిందులో ప్రవేశించాలి. నీకు కొంత నష్టము కల్గితే నీకెంత బాధ కలుగుతుందో యీ సంస్థలో యేదైన కొంతదారి తప్పితే అదికూడా నీ కంత బాధగా వుండాలి. చాలామంది ఆ విధముగా భావించటం లేదు. ఇక మున్ముందైనా యీ శ్రద్ధాభక్తులను అభివృద్ధిపరచి యిందులో ప్రవేశించి దీనిని జగత్తుకే ఒక ఆదర్శవంతమైనదిగా మీరు నిరూపించాలి. మీరెంత సిన్సియర్‌గా పనిచేస్తారో అంత ఫలితము మీకు వస్తుంది.

### ప్రేమ ఉన్నచోట ద్వైతభావము ఉండదు

ఒకనొక సమయములో తులసీదాస్ చెప్పాడు 'బేటా! కామ్ కర్నేసే మేవా మిల్తాహై!' అని. 'మేవా', అంటే ఒక స్వీటు పేరు. దైవ సేవ చేస్తే యేమి స్వీటు వస్తుంది? దైవప్రేమ అనే స్వీటు మనకు చిక్కుతుంది. కనుక, 'నేను ఆ ప్రేమ అనే మిఠాయి కోసము సేవచేస్తున్నాను,' అన్నాడు. కనుక, ఆ ప్రేమ అనే sweet అందుకోటానికి ప్రతి ఒక్కరూ సిద్ధముగా వుండాలి. ఇలాంటి ప్రేమ నిమిత్తమై మనము పరమాత్మను ప్రేమించాలి. పదార్థము కోసము కాదు, పరమాత్మను ప్రేమించవలసినది. ప్రేమకోసము ప్రేమించాలి. ప్రేమకు మూడు రకములైన ఫలితములుంటున్నాయి. ప్రేమకు భయము లేదు. ప్రేమ యిచ్చుకునేదే గాని పుచ్చుకోటానికి సిద్ధముగా వుండదు. ప్రేమకు ప్రేమయే ఫలితము, మరొకటి ఫలితము లేదు. కనుక, ప్రేమ యింత నిస్వార్థమైనది. ప్రేమ వున్నచోట ద్వేషము వుండదు. ప్రేమ వున్నచోట difference వుండదు. ద్వైతభావమే వుండదు. ఎక్కడ ద్వైతభావము వుంటుందో, యిదినాది యిది సాయి ఆర్గనైజేషన్‌ది అని భేదభావము వస్తుందో, అక్కడ ప్రేమ లేదని అర్థము. ప్రేమతో ఉన్నచోటనే మనకు శాంతి లభిస్తుంది. ఇక్కడ శాంతికి, మీకు మధ్యలో అడ్డము కోరిక వుంటున్నాది. కోరిక పోయేంతవరకు శాంతి లభించదు. చూడండి I want peace, అంటారు. ఈ వాక్యములో peace యిక్కడ వుంది. I యిక్కడ వుంది. మధ్యలో want అనే desire వచ్చి చేరింది. కనుక నీవు peace ను చేరాలంటే మధ్యలో కోరిక అడ్డము వుంది. ఈ desire ను తీసివేస్తే నీవు,

srisathyasaivachanamrutam

peace ఏకమై పోతావు. I and you are one. ఆ desire లో difference వుండకూడదు. Spiritual desire మరియు wordly desire అని వేరు చేయవద్దు.

**మన శాంతి మన ప్రవర్తనపైన ఆధారపడి ఉంటున్నది**

ఈ ప్రేమను పెంచుకోటానికి మనము ప్రయత్నించాలి. ఈ ప్రేమయే నిజమైన భక్తి. కనుక, దైవప్రేమను పెంచాలి. చిన్నపిల్లల హృదయాలలో యీ ప్రేమ బీజము నాటాలి. పెద్దలయొక్క అనుభూతులను వారికి బోధించాలి. Great saints యొక్క జీవిత చరిత్రలు, నీతి కధలు వారికి చెప్పాలి. సత్యవాక్కును వారికి బోధించాలి. కనుక, బాలవికాస్‌కూడను అభివృద్ధి గాంచాలి. ఈ బాలవికాస్ క్రమక్రమేణా పెరుగుతే భారతదేశము సర్వదేశములకు ఆదర్శముగా వుంటుంది. దీనిని మనము ఈనాడు తయారుచెయ్యాలి. సేవ, సేవ, సేవకత్వానికి మించిన నాయకత్వము మరొకటి లేదు. Love all serve all ఇదే మనకు కావలసినది. అందరిని ప్రేమించాలి. అందరిని సేవించాలి. ఈ సేవించటము, ప్రేమించటముకంటె జీవితమునకు మరొక సాక్షాత్కార మార్గము లేదు. ఏది religion అంటే realisation is religion. అదే మనము పొందాలి. మన peace భగవంతుడు యిచ్చిన gift కాదు. It depends on what you talk and produce in action. నీ thoughts పైన నీ action పైనా ఆధారపడివుంటుంది. నీవు ప్రేమగా, మంచి thoughts develop చేస్తే peace అక్కడే వుంది. వేరు విధముగా think చేస్తివా పూర్తిగా అశాంతి పొందుతావు. కనుక మనశాంతి మన ప్రవర్తనపైన ఆధారపడి వుంటున్నాది. కనుక మనము peaceful గా వుండాలంటే మన thoughts, action, peaceful గా వుండాలి.

**మీరందరు సంస్థ కార్యక్రమాలను నెరవేరుస్తే భేదాభిప్రాయాలకు తావువుండదు**

మరొకటి, State Presidents చాల ప్రధానముగా చూసుకోవలసినది. యిందులాల్ షా బాధ్యత తీసుకొని శ్రమపడి ఎంతో చేశాడు. ఈనాడు సత్యసాయి సంస్థ యింత పెద్దవృక్షముగా వుంటుందంటే దానికి కారణము వారి పోషణే! అయితే, సంస్థాపరంగా యెన్నో వడిదుడుకులు వస్తూనే ఉన్నాయి, యింత ప్రపంచములో. దీనికి State Presidents కూడా సరైన Co-operation యివ్వటంలేదు. ప్రతి తూరి నేను చూస్తున్నాను. ప్రతి letter నేను చూస్తున్నాను.

ఇందులాల్‌షా స్టేటు ప్రెసిడెంట్సుకి అనేక ఉత్తరాలు రాస్తూ వుండేవారు. ఫలాన దీనివలన యేమైన objection వుందా, అనానుకూలములు వుంటుండాదా, మీరు తెలుపవలసినదని రాసేవారు. కానీ యీ letter కు wrong reply చేసేవారు. రాష్ట్రముల అధ్యక్షులు అంతా బాగుందని రాసినది ఒక్కటి, చెప్పేది మరొకటి. ఈ విధముగా State Presidents యిందులాల్‌షా మైండ్ చెడగొట్టారు. నేనే ఎన్నో letters చూచాను. ఈ Human values వల్ల బాలవికాస్‌కు, భజనకు యేమైనా యిబ్బంది కలుగుతుందా? మీ అభిప్రాయము తెలుపవలసినదని ఆయన ఒకప్పుడు అడిగారు. ప్రతి స్టేట్ ప్రెసిడెంట్ 'ఏమీ అభ్యంతరము లేదు, బాగా వుంది', అని గంగిరెద్దు మాదిరి తలతిప్పారు. ఆ letters నేనుకూడా చూచాను. ఈ విధముగా State Presidents wrong reports యివ్వకూడదు. సత్యము యేమిటో వారు తెలుసుకోవచ్చు, తప్పు లేదు. సత్యమును మూసిపెట్టేది, అసత్యమును తెలుపుకుంటూ రావటం, యీ స్టేటు ప్రెసిడెంట్సు వాళ్ళు తమ తమ సాధక బాధకాలను explain చేయవచ్చు, 'యిలావుంది అలా వుంది', అని చెప్పే అధికారం వాళ్ళకు వుంది. కానీ ఆ విధంగా explain లేదు, inspire లేదు, complaint మాత్రం వుంటున్నది. యిలాంటి complaint యింక ముమ్ముందు రాకూడదు. ఈ వృక్షాన్ని మీరు కాపాడుకుంటూ వెళ్ళండి. మీలో మీరు సంప్రదించుకోండి. ఒక్కొక్కరి అభిప్రాయం ఒక్కొక్కలా వుంటుంది. కనుక, మీరందరు చేరి ఒక నిర్ణయానికి రావాలి. ఏనాటికైనా అందరూ దీనిలో ప్రవేశించి కోపరేటివ్‌గా పనిచేయవలసిందే! యిప్పుడుకూడా ఈ విషయాన్ని గురించి యిందులాల్ షా చాలా తెలివితేటలతో, అనుభవముతో యెన్నో ప్లానులు వేశాడు. అతని అభిప్రాయాలు అతని ఆదేశాలు మీరు తు.చ. తప్పక పాటించవలసివుంటుంది. ముమ్ముందు సంస్థలన్నీ సరియైన స్థితిలోకి రావాలంటే అందరం కలిసిమెలిసి పనిచేయాలి. ఇంత పెద్ద ఆర్గనైజేషన్ వున్నప్పుడు మనిషికి, మనిషికి మధ్య అభిప్రాయ భేదాలు, యేదో ఒక సమయంలో చిరాకు రాక తప్పదు. నేనూ ఒకోతూరి బుస్సు మంటుంటాను. ఆ రకంగా చేయకపోతే పని జరగదు. మీరంతా మంచి పనులు చేస్తుంటే కోపానికి అవకాశమే వుండదు. కాని, మీరు చేయటం లేదు. కనుకనే కోపానికి అవకాశము యిస్తున్నారు. మీ పనులు మీరు సక్రమంగా చేస్తే తప్పక అన్నీ smooth గా sweet గా ప్రశాంతముగా జరుగుతాయి. యిది ఒక్కరి చేతిలో జరిగేది కాదు. ఒక

sri sathyasai vahamrutam

పుష్పమే హారము కాదు, అనేక పుష్పాలు చేరాలి. కొన్ని కొన్ని విషయాలలో కొంత అలక్ష్యము చేస్తూ వుంటారు. ఒక్కొక్క State కు ఒక్కొక్క Trust కూడా పెట్టాము. ఇది నా కోసం కాదు, అంతా మీదే! ఏ పని చేసినా మీ కోసమే! ఆ భావము మీలో రావాలి. 'ఇది మాది, స్వామిది కాదు. స్వామి మావాడు. మావాడైనప్పుడు యిదంతా మాదే' అనే భావము మీలో అభివృద్ధి కావాలి. మిమ్మల్ని నమ్ముకొని దీనిలో మన శక్తియుక్తులన్నీ పెట్టినప్పుడు మీరు దీనికి తగినట్లుగా చేయకపోతే యెంతనో అపకారము జరిగినట్లు అవుతుంది. చిన్న example మీకు చెపుతున్నాను.

**సత్యసాయి సంస్థల నిర్వహణ ప్రపంచమునకు ఆదర్శమైనరీతిలో ఉండాలి**

ఒక్కొక్క State లో ఒక్కొక్క Property వుంటున్నాది. నా కోసం కాదు, మీ కోసమే! మందిరాలు కట్టాము. స్థలాలు వున్నాయి. ఇంకా కొన్ని వసతులున్నాయి. ఇవన్నీ మీ కోసం యేర్పరచినవి. ఇవన్నీ ఏ State లో వున్నాయని ఎవరికి వారు విచారణ చేసుకోటంలేదు. ఒక example మీకు చెపుతున్నాను. మద్రాసులో సుందరమని ఒక బిల్డింగు కట్టాము. ఆ బిల్డింగు కట్టి ఆరు సంవత్సరములపైన అయింది. ఆ Land మేము కొని ఇరవై సంవత్సరములైంది. దీని కొక Trust పెట్టాము. దానికి కన్వీనరు వున్నాడు. అందరు వుంటున్నారు. వారు చూసుకుంటున్నారని Central Trust వారు గమ్మున వుంటున్నారు. నిన్నటి దినము మాకు నోటీసు వచ్చింది. 'యిరవై సంవత్సరములనుండి మునిసిపల్ టాక్సు కట్టటం లేదని,' చూడండి! యీ విధముగా వుంటే యిది యెంత అవమానకరమవుతుంది. పోనీ, మాకు చెప్తే మేమైనా కట్టివేసేవారమే! అదే రీతిగా యే స్టేట్‌లో వున్న ఆస్తులను ఆ స్టేట్ అధికారులు చక్కగా చూసుకోవాలి. దీనికి టాక్సు కట్టారా లేదా అనే విషయాలు చూసుకోవలసిన బాధ్యత వారిపైన వుంది. ఆ విధముగా వారి బాధ్యతలు సక్రమంగా నెరవేర్చక వుంటే ట్రస్టుకు ఉపకారము చేసినట్లా? అపకారము చేసినట్లా? వారి చేతినుండి ఒక్క నయాపైస కట్టనక్కరలేదు. మేము ఎవరికీ ధనవిషయములో యే విధమైన బాధ్యత యివ్వటంలేదు. మిగతా సంస్థలవారు ఎన్ని చందాలు వేసి కడుతున్నారు! మేము చందాలకవకాశమే యివ్వటము లేదు. యీ విధముగా వుండటంవల్ల నాకు నష్టమని కాదు. మేము టాక్సు కడతాము కాని, సత్యసాయి ఆర్గనైజేషన్‌కు

srisathyasaivachanamrutam

యెంత చెడ్డపేరు వచ్చినట్లవుతుంది? ఆర్గనైజేషన్ యెంత స్ట్రిక్టుగా, ఖచ్చితంగా డిసిప్లిన్‌గా జరుగుతున్నది, అనేది ప్రభుత్వానికికూడా ఒక ఆదర్శముగా అందించాలి. మన ఆర్గనైజేషన్ చూసి గవర్నమెంటుకూడా ఫాలో చెయ్యాలి. దానినే నేను ఆశిస్తున్నాను. ఎందుకంటే గవర్నమెంటు, తన స్థాయిలో వుంటుంది. మన స్థాయిలో మనము పనిచేస్తూ పోతే గవర్నమెంటుకూడా మేలుకోటానికి అవకాశము వుంటుంది. కనుక, మనం జగత్తుకు ఒక ఆదర్శవంతమైన మార్గాన్ని అందించాలి. ఆ బాధ్యత తీసుకొని, పవిత్రమైన మార్గములో నడపటానికి ప్రతి ఒక్కరూ సిద్ధముగా వుండాలి. 'ఇది నా చేతనౌతుందో లేదో!' అని మాత్రం వెనుకంజ వేయరాదు. ఇది పిరికితనము. ముందంజనే వేయాలి.

## దైవము ఎప్పుడూ ప్రేమ స్వరూపమే!

ఏదో జరిగినవన్నీ జరిగిపోయాయి, పొరపాట్లు. ముందు యింక యీ పొరపాట్లు రాకుండా చూచుకోవాలి. దైవము ఎప్పుడుకూడా ప్రేమ స్వరూపమే! ఏనాడు అగ్రహం లేదు. అనుగ్రహమే! కొన్ని కొన్ని సమయములలో వారికి తెలుపవలసిన బాధ్యత వుంటుంది. కనుక, ప్రతి ఒక్కరు యీ సేవలో జీవితమును అంకితము చేయాలి. సాయి సంస్థలవారు మూడింటిని ప్రధాన లక్ష్యముగా పెట్టుకోవాలి. Spiritual activity, educational activity, service activity. ఈ మూడింటిని త్రినేత్ర స్వరూపముగా మనం చూసుకోవాలి. బాలవికాస్ చక్కగా బోధించాలి. ఈ ఇరవై సంవత్సరములనుండి ఒక్క బాలవికాస్, మహిళా విభాగములలో మాత్రమే ఒడిదుడుకులు లేకుండా పనులు జరుగుతున్నాయి. కానీ యీ మగవారు చేసే పనులలోనే అన్నీ అవకతవకలు జరిగిపోతున్నాయి. ఆడవారు చాలా సిన్సియర్‌గా, డివోటెడ్‌గా చేస్తున్నారు. ఈ విషయములోనే కాదు, ఈ జగత్తులో యిప్పుడన్ని విషయాలలో వారే ముందంజ వేస్తున్నారు. వారు ప్రత్యేకమైన ఏకాగ్రత అలవర్చుకుంటున్నారు. పిల్లలను పెంచే అలవాటు వారికుండటంవలనే యీ విధమైన పవిత్రతను అభివృద్ధి చేయడానికి తగిన వుత్సాహ, ప్రోత్సాహములు వారికున్నాయి. యిక ముమ్ముందు యీ మగవారుకూడా వారికంటె ముందంజ వేయటానికి ప్రయత్నించాలి. ఒకరికొకరు కలసిమెలసి యీ సంస్థలను దేశమంతటా వ్యాప్తి

srisathyasaivachanamrutam

గావించటానికి ప్రయత్నించాలి. ఐకమత్యముతో, ప్రేమభావముతో, దైవతత్త్వముతో దివ్యమైన మార్గాన్ని మీరు దేశానికి అందిస్తారని నేను ఆశిస్తూ ఆశీర్వదిస్తూ నా ప్రసంగాన్ని విరమిస్తున్నాను.

**సృష్టిని మార్చటం ఎవరి తరము కాదు, మన దృష్టిని మార్చుకోవాలి**

ఒకటి మాత్రం మీరు దృష్టిలో పెట్టుకోండి. వెలుతురులో వస్తువులను చూస్తే కనుపిస్తాయికానీ చీకటిలో కనుపించవు. కనుక యీ light అంటే Love, Love Love, ప్రేమదృష్టితో మీరు చూడండి. అన్నీ మీకు వివరంగా కనిపిస్తాయి. ఈ selfishness అనే darkness లో చూస్తే మీకేమీ కనుపించవు. సమీపములో వున్నా కనుపించదు. సృష్టి అంతయు మన దృష్టిలోనే వుంది. కనుక, మనం దృష్టిని మార్చుకోవాలి. సృష్టిని మార్చటం ఎవరి తరము కాదు. ప్రేమదృష్టిని పెంచుకుంటే అంతా ప్రేమయే! ద్వేషదృష్టిని పెంచుకుంటే అంతా ద్వేషమే! కనుక, మన సంస్థలలో ప్రతి ఒక్కరూకూడా ఒక నూతనమైన కూలింగ్ గ్లాసెస్, అదే ప్రేమదృష్టి అనే అద్దాలు పెట్టుకోండి! అందరూ sisters and brothers వలె మెలగుతారు. అందరికి ప్రభువు ఒక్కడే! దైవము. కనుకనే brotherhood of man, fatherhood of God అన్నారు. యీ రెండింటిని పెంచుకోండి.

డాక్టర్సు చాలా బాగా సేవ చేశారు. సంవత్సరమునకొక పర్యాయమైనా వచ్చి పల్లెలలో వారి బాధలనంతా నివారణ చేయడానికి పూనుకోటం చాలా గొప్ప త్యాగమే! ఇక్కడ మాత్రమేగాక మీరు తిరిగి మీ మీ స్వగ్రామాలకు పోయినప్పుడు అక్కడ weekly once పల్లెలలో ప్రవేశించి free work చేయటానికి పూనుకోండి. Medical camps లో రోగులను చూడటం గొప్పతనం కాదు. పల్లెలలో దిక్కు లేకుండా, ఏ విధమైన మందులు లేకుండా, అనారోగ్యముతో జీవితమును అంత్యము గావించుకునేవారిని చూడటమే గొప్ప త్యాగము! ఈ డాక్టర్సు అంతా ఒక కమిటీగా యేర్పడి సమీపములో వున్న పల్లెలకు పోయి అక్కడకూడా రోగులను చూడడానికి ప్రయత్నించండి. ఇక్కడ మాత్రమే మనవారు కారు. దేశములో వున్న అందరూ మనవారే! ఈనాడు గొప్ప గొప్ప డాక్టర్సు అంతా వచ్చి వారి కాలమును, కర్మనూ, కర్తవ్యమును సద్వినియోగం చేసుకుంటున్నారు. నిజంగా డాక్టర్సు డిగ్రీ తీసుకున్నందుకు యీ విధమైన సర్వీస్ ఒక సార్థకం. ఎంతో మంది డాక్టర్సు వున్నారు. కాని, వారిలో కొంతమందికే యీ

sri sathyasai vachanamrutam

అవకాశం చిక్కటం వారి అదృష్టం. ఐతే కొన్ని కొన్ని భయాలు మాత్రం రోగులలో ప్రవేశ పెట్టకుండా చూచుకోండి. మాటవరసకు మీ బ్లడ్ సర్కులేషన్ నిలచిపోయిందని యీ మాదిరి చెప్పకండి. వారికి చెప్పకుండా వాటి నివారణకు తగిన మందు యివ్వండి. చాలా సంతోషము. మీ డాక్టర్లు అంతా ఒక ప్రక్క కూర్చోండి. నా ప్రేమ అనేది ఒక తట్టలో పెట్టి, దయ అనేది ఒక గ్లాసులో పోసి తాగటానికి టంబ్లర్లు, తినటానికి ఒక తట్ట మీకు అందిస్తున్నాను.

**(తేదీ. 15-02-1988న భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారి దివ్యోపన్యాసము)**

sri sathyasai vachanamrutam